తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం, 18.10.2024 | పేజీలు : 08
Follow :

# ప్రతీ ఉద్యోగి ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

- ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి
- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి):ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించికోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఒక ఉద్యోగి తన ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్తంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు పలు పరీక్షల నిర్వహణ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 370 మంది ఉద్యోగులు వివిధ పరీక్షలు నిర్వహించుకున్నారు. సి.బి.పి., ఎల్.ఎఫ్.టీ.,బ్లడ్ యూరియా, ఏ1సి, మొదలగు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కొంతమందికి శుక్రవారం డాక్టర్ల సూచన మేరకు లిపిడ్ ప్రొఫైల్, బి 12, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డి సి డబ్ల్యూ ఏ అధ్యక్షులు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీ.ఎన్.జి. ఓ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టీ.జి. ఓ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బడాఖానా పేరుతో కార్మిక సంఘాల నిర్వీర్యానికి కుట్ర

**ఆర్థిక దుర్వినియోగాన్ని నివారించాలి..**

**టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి..**

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణిలో కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని, కిందిస్థాయి నుంచి పై స్థాయి ఉద్యోగి వరకు సంస్థ పరిరక్షణ కోసం ప్రతి ఒక కార్మికుడు నడుంబిగించాలని ,బడాఖానా పేరు మీద జరుగుతున్న ఆర్థిక దుర్వినియోగాన్ని అరికట్టాలని టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి పిలుపునిచ్చారు. గోదావరిఖని కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో “బడా ఖానా” పేరు మీద ఉద్యోగులకు ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో సంస్థ పరిరక్షణ ఉత్పత్తి లక్ష్యాలను మరిచి కార్మికుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అయన విమర్శించారు. ‘బడాఖానా




‘కార్యక్రమానికి చాలామంది కార్మికులు దూరంగా ఉంటున్నారని, సంస్థకు సంబంధించిన వ్యక్తులను సంస్థ ఉత్పత్తి లక్ష్యాల మీద అవగాహన లేని వ్యక్తులను స్టేజీల పైన కూర్చోబెట్టి కార్మికులను అధికారులు అవమాన పరుస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రశ్నించే కార్మికులను ఉద్యోగులను చార్జీషీట్లు ఇస్తామని కొందరు అధికారులు బెదిరిస్తున్నారని అయన ఆరోపించారు.సింగరేణి ఆర్థిక అభివృద్ధిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఉద్యోగి పైన ఉన్నదన్నారు.ప్రతిఘటంచని ఎడల సంస్థ పరిరక్షణ, భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందన్నారు. గత నెల రోజుల నుండి చూస్తున్న పరిణామాలు సంస్థ భవిష్యత్తుపై కార్మికుల్లో ఆందోళన నెలకొన్నదనన్నారు. కొన్ని జాతీయ సంఘాలు ఇంత జరుగుతున్న కార్మికుల పక్షాన మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు.కార్మిక లోకమంతా గమనిస్తున్నదని సంస్థ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కింది నుంచి పై స్థాయి వరకు ముందుండి పోరాటాలు చేయాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు. నాయకులు టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య , అర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ చెల్పూరి సతీష్ , కోండ్ర అంజయ్య.రొడ్డ సంపత్, ఉప్పులేటి తిరుపతి ,మోసరాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల గొంతుకనవుతా...

**చింతకుంటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ప్రచారం.**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :**నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు కొత్తపల్లి మండలం చింతకుంట సాంఘిక సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా కృషి చేస్తానని అన్నారు.

# వాల్మీకి మహర్షికి అడిషనల్ డీసీపీ నివాళులు



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి)** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ, వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని వాల్మీకి రచించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్ ), శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ హస్ పైస్,పాలియేటివ్ కేర్ దినోత్సవం

**పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, లోని పాలియేటివ్ కేర్ కేంద్రం లో ప్రపంచ హస్ పైస్ పాలియేటివ్ కేర్ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఈ సందర్భంగా కేక్ కట్ చేసే కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సంవత్సరం థీమ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కార్యక్రమము పై తీర్మానం చేసి పది సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఈ సంవత్సరం థీమ్ – టెన్ ఇయర్స్ సిన్స్ ద రెజెల్యూషన్ : హౌ ఆర్ వుయ్ డూయింగ్ గా నిర్ణయించడం జరిగింది అన్నారు.హస్ పైస్ మరియు పాలియేటివ్ కేర్ అనగా అవసాన దశ రోగుల నిలయము మరియు ఉపశమన సేవలు అని అన్నారు. ఈ కార్యక్రమములో చికిత్స లేని రోగాలకు మరియు జీవిత చరమాంకంలో ఉన్న బాదితులకు, రోగ లక్షణాలకు చికిత్స అందించి ఉపశమనం కలిగించుట మరియు వారి బాధలను తగ్గించుట, చివరి దశలో ఆలన, ఆధరణ మరియు సేవలను అందించి మానసిక ఉల్లాసాన్ని కల్గించడం ఆ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమములో డా. ఆర్. రాజమౌళి, ప్రోగ్రామ్ అధికారి (ఎన్.సి.డి), డా. రవిందర్, ఆర్.ఎమ్.ఒ.,డా. రవిసింగ్, డిప్యూటి డిఎమ్ హెచ్ ఒ,, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి (ఎన్.టి.ఇ.పి), డా. బి. శ్రీరాములు, డిప్యూటి డిఎమ్ హెచ్ ఒ., డా. హరికిషన్ సింగ్, పాలియేటివ్ కేర్ వైద్యాదికారి, శ్రీ యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో, శ్రీ ఎ. మధుసూదన్, జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు పాలియేటివే కేర్ సిబ్బంది పాల్గొన్నారు.






# అర్హులకు డబుల్ఇళ్లు అందజేయాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ.**

**సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి)**గత ప్రభుత్వ హాయంలో నాలుగో విడతలో భాగంగా డ్రాలో పేర్లు వచ్చినవారికి అర్హులైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గుర్తించి డబల్ బెడ్ రూమ్ లు మున్సిపల్ పాలకవర్గం, అధికారుల ఆమోదంతోనే అందించడం జరిగిందని మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరినీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీ చేయాలంటూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని సిరిసిల్ల మున్సిపల్ ముందు అర్హులైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ మున్సిపల్ కు చేరుకుని వారికి నచ్చ చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కౌన్సిలర్ బొల్గం నాగరాజులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డ్రాలో పేర్లు వచ్చిన 105 మందిని నిరుపేదలుగా, ఇల్లు లేని వారిగా గుర్తించి అర్హులైన వారికే అందరి ఆమోదంతోనే అధికారికంగా డబల్ బెడ్ రూములు కేటాయించడం

మిగతా 2లో..



# ప్రైవేటు ఉద్యోగులకు సంరక్షణ చట్టం

**రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ అందివ్వాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**హుజూరాబాద్(జనంసాక్షి) :**ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం సంరక్షణ చట్టం తేవాలని కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ , మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఆయన ప్రచారనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత తరుణంలో రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ప్రైవేటు కళాశాలలు నిరవధిక బందును కొనసాగిస్తున్నాయని అన్నారు. రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం ఒకేసారి కాకుండా విడతల వారీగా మంజూరు చేస్తే ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు ఉపాధ్యాయులు బాగుపడతాయని అన్నారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉన్నత చదువులు చదవడం కోసం రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని దానిని ప్రతి ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో చదువుకునే వ్యక్తుల సంఖ్య ఎక్కువగా ఉండాలని ఒక దేశాన్ని నాశనం చేయాలంటే మిసైల్ లో అవసరం లేదని కేవలం చదువులేని పిల్లలు ఉంటే సరిపోతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం రీయింబర్స్మెంట్ విడుదల వారీగా మంజూరు చేస్తే విద్యావ్యవస్థలు బాగుపడతాయని అన్నారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం సరైన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని దాంతో వారు

మిగతా 2లో..



## ఘనంగా శ్రీ సరస్వతీ మాత యజ్ఞం

**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 17 (జనంసాక్షి)**
కరినగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 'సరస్వతీ మాత యజ్ఞం' ఘనంగా జరిగినది. డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్ - స్వప్న దంపతులు యజ్ఞంలో పాల్గొనగా, శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, పుల్లల శ్యామ్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, సహ కార్యదర్శి కొండా గంగాధర్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రతి మాసం పౌర్ణమి రోజున శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో యజ్ఞం ఉంటుందని దేశం కోసం, ధర్మం కోసం లోక కళ్యాణార్థం నిర్వహించే యజ్ఞంలో ఎవరైనా పాల్గొనవచ్చునని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



చొప్పదండి ,అక్టోబర్ 17( జనం సాక్షి) :ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని యూనిసెఫ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి పేర్కొన్నారు. మండలంలోని రుక్మాపూర్ ఆదర్శ మోడల్ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తడి చెత్త , పొడి చెత్త నిర్వహణ , పరిశుభ్రత గురించి వివరించారు. వాఃఓ కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ చేతులు కడుగుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. మండల అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ నీటి వనరుల ప్రాముఖ్యత, నీటిని కలుషితం కాకుండా నీటి వనరులను ఎలా సద్వినియోగం చేసుకుంటూ పరిరక్షించాలో తెలిపారు. మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి విధ్యార్థులలో సమానత్వం ఆత్మవి శ్వాసం పెంపొందించడం కోసం వ్యక్తిగత శ్రద్ద చొరవ చూపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుచున్న అందరు విద్యార్థులకు యూనిఫాం తో పాటుగా అందరికీ షూస్ పంపిణీ చేయించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగొద్దు

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**గాంధారి అక్టోబర్ 17 (జనంసాక్షి):**
వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వర్షాలు కురుస్తున్నాయి ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం తూకం వేయడానికి వేయింగ్ మిషన్, గాని సంచులు, తదితర ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వరి పంటను రైతులు ఆర్బెట్టుకొని సెంటర్ కు తీసుకురావాలని తెలియజేయాలని సూచించారు. ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, పౌరసరఫరాల అధికారులు, జిల్లా సహకార అధికారి, గ్రామస్తులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



**కలెక్టర్ సుడిగాలి పర్యటన**
గాంధారి (జనంసాక్షి):అంగన్వాడీల్లో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ముదోలి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రా న్ని, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసారు. ఆరోగ్యవంతంగా లేని పిల్లలకు బాలా మృతం అందించాలని తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు శుభ్రంగా లేవని, వాటిని శుభ్రపరచాలి ప్రిన్సిపాల్ కు తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ సతీష్ రెడ్డి, సి.డి.పి. ఒ. స్వరూప రాణి, సూపర్వైజర్ వినోదిని, మండల విద్యాధికారి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు డబుల్ఇళ్లు అందజేయాలి

జరిగిందని తెలిపారు. అర్హులైన వారికి అందించే ముందు నెల రోజులు ఉందనగా ఎన్నికల కోడ్ రావడంతో పూర్తి చేయలేకపోయామన్నారు. పలు దఫాలుగా సర్వే చేసి గ్రామసభలు నిర్వహించి 2780 మందిని అర్హులుగా గుర్తించి నాలుగు విడతలుగా దాదాపు 1880 పైచిలుకు లబ్ధిదారులకు ఇల్లు కేటాయించి లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన ప్లాట్ నెంబర్, బ్లాక్ నెంబర్లను కేటాయించి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అందులో శాంతినగర్ కు సంబంధించిన 105 మంది లబ్ధిదారులకు మాత్రం శాంతినగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో మౌలిక వసతులు కల్పించి ఇవ్వాలని తాత్కాలికంగా ఆపడం జరిగింది, కానీ వారికి పూర్తిస్థాయిలో ఇల్లు కేటాయించడం జరిగిందని వివరించారు. అర్హులైన వీరందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూంలు అందించి నిరుపేదల్ని ఆదుకోవాలని కోరారు. లబ్ధిదారులు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కేటాయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేసి వెళ్లాలని సూచిస్తూ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. అధికారుల వద్దకు వెళితే అధికారులు సైతం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ డబుల్ బెడ్రూంలు అందించిన వారిపై కేసులు పెట్టుమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ లు అందించే విధంగా మునిసిపల్ చైర్ పర్సన్ చర్యలు తీసుకోవాలని కోరారు. చైర్ పర్సన్ వెంట మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్ లు మ్యాన రవి, గెంట్యాల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు ఉద్యోగులకు సంరక్షణ చట్టం తేవాలి

తీవ్రమైనటువంటి ఆవేదనతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఒక ఉద్యోగి ఎప్పుడు రిటైర్మెంట్ అవుతుందో ముందే తెలుస్తుంది కావున ఆ ఉద్యోగికి సంబంధించిన అన్ని రకాల బెనిఫిట్స్ రిటైర్మెంట్ రోజు ఇస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని అన్నారు.

**- ప్రైవేటు ఉద్యోగుల సంరక్షణ చట్టం తేవాలి**

అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు లభించవని ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డు, 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తే ప్రైవేటు ఉద్యోగులు సైతం ధీమా గా పని చేసుకుంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల సంరక్షణ చట్టం ఏర్పాటు చేసేలా తన గొంతు ఉంటుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఉద్యోగస్తుల సమస్యలతో పాటు ప్రైవేటు ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.తాను పోటీ చేస్తున్నది ప్రైవేటు ఉద్యోగస్తుల సంక్షేమం కోసం ఉద్యోగస్తుల రిటైర్మెంట్ ఉద్యోగస్తుల బెనిఫిట్స్ కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటు అధ్యాపకులు తులసీదాస్ వాసుదేవరావు, మురళి, పున్నం చందర్, పాడి జైపాల్ రెడ్డి ,వెంకటరమణ , డాక్టర్ వి. స్వరూప రాణి, విజేందర్ రెడ్డి , వనమాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల వెడల్పు పేరుతో బెదిరింపులు

**- వ్యాపారులను భయబ్రాంతులకు గురి చేస్తున్న షాడో ఎమ్మెల్యే..**
**- బీజేపీ జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్..**

**గోదావరిఖని, జనంసాక్షి:**నియోజకవర్గంలో ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్, మేదర్ బస్తీ ప్రాంతాలలో మరొకసారి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న షాడో ఎమ్మెల్యే దానికి నిదర్శనమే 29.50 కోట్ల అభివృద్ధి పనులను నిలిపివేశారని బీ జే పీ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ అన్నారు. వ్యాపారులందరినీ భయబ్రాంతులకు గురిచేస్తూ రోడ్లు వెడల్పు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న షాడో ఎమ్మెల్యేరామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకుల అవగాహన లోపంతో షాడో ఎమ్మెల్యే నేతృత్వంలో నమస్తే తెలంగాణ పత్రికలను దహనం చేసి నిజాలను నిర్భయంగా రాయకుండా పాత్రికేయలను బెదిరిస్తున్న షాడో ఎమ్మెల్యే దానికి దాసోహం అంటున్న ప్రధాన కాంగ్రెస్ నాయకులు షాడో ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కోసమే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ దగ్గర మార్కులు కొట్టేయడం కోసము నమస్తే తెలంగాణ పత్రికలు దహనం చేయడం అంటే పాత్రికేయులపై దాడి చేయడం లాంటిదే మొన్న రెండు రోజుల క్రితం నమస్తే తెలంగాణలో లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ కేంద్రంగా 29.50 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఆ రెండు నెలలైనా కానరాలేదు పత్రుల దహనం దాన్ని స్థానికంగా ఉండే పాత్రికేయులు ఎవరు కూడా ఖండించకుండా తమలో తామే మదనపడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పోరాటాలకు అడ్డ అని చెప్పుకుంటూ ప్రతి పోరాటంలో మా



పాత్రికేయ సంఘాలు ముందు ఉంటాయని చెప్పుకునే కొందరు బడా బడా పాత్రికేయ నాయకులు దీనిపై స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది . లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ ప్రధాన వ్యాపార కేంద్రం ఈ ప్రధాన వ్యాపార కేంద్రంలో మరోసారి రోడ్ల వెడల్పు పేరుతో వ్యాపారులందరిని భయభ్రాంతులకు గురిచేస్తూ షాడో ఎమ్మెల్యే నేత్రములో అక్రమ వాసులకు పాల్పడుతున్నారన్నది నిజమా కాదా.. దీనిపై కాంగ్రెస్ నాయకులు స్పందించాల్సిన అవసరం ఉంది. అంతేగాని ప్రధాన ప్రతిపక్ష నాయకులను గాని కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి అక్రమాలను ఎత్తి చూపినటువంటి నాయకులను భయభ్రాంతులకు గురి చేయడము చాలా దుర్మార్గమైనటువంటి చర్య ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా స్థానిక శాసనసభ్యులు మక్కాన్సింగ్ వారి వారి అనుచరులకు నిరోధిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు .లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దానికి లక్ష్మీ నగర్ లోని వ్యాపారులందరూ సహకరించాలని ఎవరైనా మీకు ఏ విధమైనటువంటి ప్రలోభాలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడినట్లయితే వెంటనే మాకు తెలియజేయండి దానిపై మీకు పూర్తి సహకారాన్ని అందిస్తామని భారతీయ జనతా పక్షాన రాబోయే కాలంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అక్రమాలను అడ్డుకోవడానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత..

రామగిరి, జనంసాక్షి: సింగరేణి ఉద్యోగులు తమ ఎస్.బి.ఐ. బ్యాంకు అకౌంట్ ను 'కార్పోరేట్ శాలరీ అకౌంట్' గా మార్చుకొవడం ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద భీమా పొందవచ్చునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోదావరిఖని రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ అన్నారు.కొద్ది రోజుల క్రితం ఓ.సి.-2 ఉపరితల గనిలో జరిగిన ప్రమాదంలో మరణించిన ఉప్పుల వెంకటేశ్వర్లు సతీమణి ఉప్పుల సరోజనకు కోటి రూపాయల ఉచిత ప్రమాద భీమా చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్,ఐఆర్ఎస్ ప్రత్యేక చొరవతో సింగరేణి సంస్థ యాజమాన్యం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా సింగరేణి ఉద్యోగులు తమ అకౌంట్ ను




'కార్పోరేట్ శాలరీ అకౌంట్' గా మార్చుకోవడం ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా పొందవచ్చునని అన్నారు. బ్యాంక్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సింగరేణి సంస్థ యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం మేరకు సులభ పద్దతిలో, 38 రోజుల వ్యవధిలోనే ఈ ప్రమాద భీమాను చెల్లించడం జరిగిందని తెలిపారు.సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంథి శ్రీనివాసరావు, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జే.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు కళల పై ఆసక్తి పెంచుకోవాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్.**

**పెద్దపల్లి,(జనంసాక్షి):**విద్యార్థులు చదువుతోపాటు వివిధ సాహిత్య కళలపై ఆసక్తి పెంచుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో , ఎంఆర్సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు.కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలో భాగంగా విద్యార్థులకు సాంప్రదాయ నృత్యం, జానపద నృత్యం ,చిత్రలేఖనం, వాయిద్య పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, కళలు సృజనాత్మకతను పెంచుతాయని మనలో దాగి ఉన్న కళలను బహిర్గతం చేయడానికి ఇలాంటి వేదికలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కళల పై కూడా ఆసక్తి పెంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా



విద్యాశాఖ అధికారి మాధవిమాట్లాడుతూ కళా ఉత్సవ పేరిట సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడి ఢిల్లీలో జాతీయ స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ డాక్టర్ పీఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించాలి. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

## ఎస్ జి ఎఫ్ ఐ వాలీబాల్ పోటీలను ప్రారంభించిన గాజుల లక్ష్మీ రాజమల్లు



**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :** విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను అధిగమిస్తారని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ్యమల్లు ఉన్నారు. గురువారం ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14, 17 వాలీబాల్ పోటీలు గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన గాజుల లక్ష్మీ రాజమల్లు జెండా ఆవిష్కరణ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టిన ఇల్లని విద్యార్థిని విద్యార్థులు చదువుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారో క్రీడలకు అంతే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇదే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఎంతోమంది జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసిందని సుల్తానాబాద్ అంటేనే క్రీడలు క్రీడాకారులు గా తీర్చిదిద్దే పట్టణంగా గుర్తింపు పొందిందని, క్రీడల్లో సత్తా చాటి తమ ప్రతిభను కనపర్చాలన్నారు. సుల్తానాబాద్ కు చెందిన స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ ఎంతోమందిని క్రీడాకారులుగా తయారుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్ జి ఎఫ్, కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, సురేందర్, దాసరి రమేష్, శోభ హెచ్ఎం రత్నారెడ్డి, జోనల్ కార్యదర్శి లక్ష్మణ్, మాధురి, కడారి రవీందర్, దాసరి ప్రసాద్, తాండ్ర ప్రణయ్, సంధ్య ఆసియా హరికృష్ణ రాజేందర్,సత్యం, విష్ణు, అజ్జుకుమార్,శ్రీనివాస్, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి) :** గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, వారం రోజుల వ్యవధిలో మన గ్రామాలు పరిశుభ్రంగా తయారు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 3 వేల జనాభా ఉన్న గ్రామ పంచాయతీల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఉన్న నిధుల ఆధారంగా క్యాపిటల్ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీలో సీసీ చార్జీలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు, కచ్చితంగా చెల్లించాల్సిన సొమ్ము మినహాయించి మిగిలిన నిధులతో ప్రత్యేక అధికారి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. అధికంగా సీసీ చార్జీలు వచ్చే గ్రామాలు వాటిని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకోవాలని, అధికంగా కరెంటు వాడ వద్దని అన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వారం రోజులలో ఎక్కడ ప్లాస్టిక్ కనపడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పట్ల స్పష్టమైన మార్పు కనిపించాలని, రోడ్ల పై చెత్తా చెదారం, ప్లాస్టిక్, రాళ్ళు, పెంట కుప్పలు ఏవి కనపడకుండా పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా చర్యలు తీసుకోవాలని



అన్నారు.ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేసుకుంటూ కాంపోస్టు షెడ్లకు తరలించాలని మరియు వర్మీ కంపోస్టు తయారు చేయాలని తెలిపి ఉన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు.గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన ఇండ్లకు పన్ను వసూలు ప్రారంభించాలని తెలిపారు.అక్టోబర్ నెలలో అన్ని గ్రామాలలో 80 % శాతం పన్నులు వసూలు చేయాలని కలెక్టర్ గారు ఆదేశించినారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి వేణు గోపాల్, ఎంపీడీవోలు ,ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా ఆదికవి వాల్మీకి మహర్షి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి) :** పెద్దపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కౌన్సిలర్లు మరియు ఆఫీసు సిబ్బంది ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రామాయణం రచించి ఆదికవిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన వాల్మీకి సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారు కాబట్టి ఆయనకు ఆదికవి అని బిరుదు కూడా ఉందని వాల్మీకి రచించిన రామాయణాన్ని మతపరమైన ప్రాముఖ్యత మాత్రమే కాదని జీవితంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగాను గుర్తింపు ఉంది అని అలాంటి గ్రంధాన్ని అందించిన మహా ఆదికవి వాల్మీకి మహర్షికి నివాళులర్పించడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తూముల శుభాష్,బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ,పాగాల సోనీ శ్రీకాంత్,తాడూరి పుష్పకళ శ్రీమాన్ టిపిఎస్ వినయ్జె (జే ఏ ఒ)నాగవేణి, జూనియర్ అసిస్టెంట్ రామకాంత్, అనిల్, సానిటరి ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి) :** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు.మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిపడి ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, (డిపిఓ)వీర బుచ్చయ్య.(డి ఎఫ్ ఓ) శివయ్య, సివిల్ సప్లై మేనేజర్ ఎం శ్రీకాంత్ , డి ఎల్ పి వేణుగోపాల్ ,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు ప్రకాష్ సునీత ,పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,అక్టోబర్17(జనం సాక్షి) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రామాయణ మహా కావ్య రచయిత ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి తన ప్రతిభతో రామాయణ మహా కావ్యాలను రచించి చరిత్ర పుటల్లో ఎక్కారని అలాంటి మహనీయుని జయంతి వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి కొనియాడారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు కార్యక్రమాలలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఆ ర్ ఐ లు సుకుమార్ వినోద్ సిబ్బంది అరుణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సమిరెడ్డి సచిన్ తోపాటు మండల ప్రజా పరిషత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం మచ్చలేని నాయకున్ని ఆదరించండి



**సుల్తానాబాద్,అక్టోబర్17 (జనంసాక్షి) :** సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తాను మచ్చలేని నాయకుడిని రానున్న కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఓటును అభ్యర్థించారు.గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు ప్రభుత్వ జూనియర్ హై స్కూల్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హై స్కూల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం నిర్వహించారు. తాను మేయర్ గా ఉన్న సందర్భాన్ని గుర్తు చేశారు.తాను ఎమ్మెల్సీగా గెలిస్తే నిరుద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడమే కాకుండా ఉద్యోగస్తులకు ఏ సమస్య ఉన్న పరిష్కారం చేస్తానని సర్దార్ రవీందర్ సింగ్ స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే కేటీఆర్ ఇతర బిఆర్ఎస్ సీనియర్ ప్రజా ప్రతినిధులు యువత సహాయ సహకారాలతో పోటీ చేయడానికి ముందుకు వస్తున్నానని తెలిపారు. పట్టభద్రులందరూ తమ యొక్క ఓటు హక్కును ఎన్రోల్మెంట్ తప్పకుండా చేసుకోవాలని రవీందర్ సింగ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువత నాయకులు గొట్టం మహేష్ ,తిరుపతి తో పాటు తదితరులు,పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి దరఖాస్తులకు తేదీ: 29-10-24 గడువు పొడగింపు

## జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి ఎం నాగేశ్వర్



పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షజ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులను అందించే ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకొనుటకు తేదీ: 29-10-24 వరకు గడువు పొడిగించడం జరిగిందని పెద్దపెల్లి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి ఎం నాగేశ్వర్ తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్, స్విజర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు హెచ్ టి టి పి ఎస్//తెలంగాణ ఈ పాస్ ఎస్సీ బి బి గౌ ఇన్ ద్వారా ఈనెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరనైనది.

# ఎజిపిగా చౌటుపల్లి బాధ్యతలు స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. సెప్టెంబర్ 17 (జనంసాక్షి).** ఎజిపిగా న్యాయవాది ప్రముఖ న్యాయ వాది చౌటుపల్లి వేణుగోపాల్ నియామకం అయ్యారు. గురువారం ఆయన ఎజిపిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన చదువుకుంటుంది విద్యార్థి ఉద్యమ నాయకుదిగా సామాజిక సమస్యలపై పని చేయడమే కాకుండా ప్రజల సమస్యలకు పనిచేసారు. సామాజిక ఉద్యమాల స్ఫూర్తితో ఆయన నా పట్ల న్యాయవాదిగా పనిచేస్తూ పేద ప్రజల పక్షాన అక్రమ కేసుల లో ఇరుక్కున్న ఎంతోమందికి న్యాయ సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. తన ఎన్నికల కోసం సహకరించిన ప్రభుత్వ విప్ అధి శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వేణుగోపాల్ నియామక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# రెండవ రోజు శిక్షణ శిబిరం



**శంకరపట్నం అక్టోబర్ 17 (జనంసాక్షి)**కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి.మొగిలయ్య ఆధ్వర్యంలో గురువారం మిషన్ భగీరథ గ్రామస్థాయి మంచి నీటి సరపర సహాయకులకు మల్టీ పర్పస్ వర్కర్లకు రెండవ రోజు శిక్షణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ వసియోద్దీన్ మాట్లాడుతూ గ్రామాల్లో మంచి నీటి సరఫరా సజావుగా సాగాలని సూచించారు. మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని, క్లోరినేషన్ చూసుకోవాలనీ, మంచినీటి సరఫరాలో ఎలాంటి మెలకువలు పంపు డ్రైవర్ సహాయకులకు వివరించారు.

# పిడుగుపాటుకు సూడి గేద మృతి

**తంగళ్ళపల్లి అక్టోబర్ 17(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో పిడుగుపాటుకు సూడి గేద మృతి చెందింది. రైతు మిరుదొడ్డి రవి తన వ్యవసాయ పొలంలో బుధవారం రోజున రోజు వారి మాదిరిగానే తనకున్న రెండు గేదెలను కట్టివేశాడు. గురువారం ఉదయం పాలు పితికేందుకు వెళ్లి చూసేసరికి సూడి గేదె మృతి చెంది ఉందని తెలిపాడు. ఈరోజు వేకువ జామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురియడంతో సూడి గేదెపై పిడుగు పడి మృతి చెందిందని, గేదె మృతి చెందడంతో ఆ రైతుకు సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిలిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## గుడి నిర్మాణానికి విరాళం అందించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు



**తంగళ్ళపల్లి అక్టోబర్ 17(జనం సాక్షి).** నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పు:న నిర్మాణం తంగళ్ళపల్లి మండలం చింతల పల్లెలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయానికి సెస్ చైర్మన్ చిక్కల రామారావు ఆయన వంతుగా 50 వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులు చీమల ప్రశాంత్ యాదవ్, సామనపల్లి శేఖర్, మామిళ్ళ మహేష్ కు ఈరోజు ఆయన నివాసంలో అందించారు.

## మాలలారా మేలుకోండి, హక్కులను కాపాడుకోండి



**గంభీరావుపేట అక్టోబర్ 17 జనం సాక్షి**గంభీరావుపేట మండల కేంద్ర ంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసెల చంద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నంలో భాగంగా ఎస్సీలను విడగొట్టి పరిపాలించే ప్రయత్నం చేస్తున్నారని గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించడం జరిగింది మాల మహానాడు ఆఫ్ ఇండియా ఐక్యంగా ఉండాలి హక్కులను కాపాడుకోవాలని నినాదంతో సమావేశం ఏర్పాటు చేశారు. కళ్ళు తెరిచి మనసుపెట్టి ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల శాతాన్ని పెంచేందుకు పోట్లాడాల్సిన సమయం అని అన్నారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాల లంతా ఏకమై ఐక్యమత్యంతో సత్తా చాటాల్సిన అవసరం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించా ల్సిన సమయం ఆసన్నమైందని క్షేత్రస్థాయి నుండి ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఏకమవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్ నాయకు లు తోడేటి తుమ్మల శ్రీకాంత్ బండ రమేష్ పాల్గొన్నారు

## ఓడేడ్ గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు

**ముత్తారంఅక్టోబర్ 17 (జనంసాక్షి)**వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం రోజున ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి పవిత్ర రామాయణన్ని కానుకగా అందించిన గొప్ప మహనీయుడు అదికవి మహర్షి వాల్మీకి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాదగిరి రావు, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్,కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం-3 ఏరియాలో వాల్మీకి జయంతి వేడుకలు



**రామగిరి, జనం సాక్షి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారంనాడు జి.యం. కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం మాట్లాడుతూ కృషి ఉంటే బందిపోటు దొంగ కూడ సంస్కరించబడి మహర్షిగా మారుతారని, అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి జరుపుకుంటామన్నారు. మహర్షి వాల్మీకి మొదట్లో ఒక బందిపోటు దొంగ అని. తదుపరి నారద మహర్షి ద్వారా రామమంత్రాన్ని ఉపదేశంగా పొంది మహర్షిగా మారాడని అన్నారు. సంస్కృతం భాషలో మూల రామాయణాన్ని 24000 శ్లోకాలు, ఏడు ఖండాలుగా రచించారన్నారు. వారి జీవితం నుండి మనిషి ఎలా పరివర్తన చెందాలో నేర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఇతర విభాగాధిపతులు పి.శ్రీనివాసులు, బి.రాజేంద్రకుమార్, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, పి.రాజారెడ్డి, కె.ఐలయ్య, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, జి.యం. కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా ఊకంటి మల్లాచారి



**జమ్మికుంట, అక్టోబర్ 17 (జనం సాక్షి):**ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఊకంటి మల్లాచారి ని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా మల్లాచారి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ కి, రాష్ట్ర నాయకులు మోతే ఎల్లారెడ్డికి, ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కి, కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి, మండల బాధ్యులకు, జిల్లా నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు



**పెద్ద కొడప్గల్ 17 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంజీవ్ ముదిరాజ్, గొర్రె రాములు, ఎల్లయ్య, విఠల్, నాగు, తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.. కేసు నమోదు



**పెద్ద కొడప్గల్ 17 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం మీదుగా తరలిస్తున్న రెం డు ఇసుక ట్రాక్టర్లను ఎస్సై మహేందర్ ఆధ్వ ర్యంలో పోలీసులు గురు వారం పట్టుకున్నారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంజనీ గ్రామం శివారు మీదుగా బిచ్కుంద నుంచి పెద్ద కొడప్గల్ వైపు వెళ్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**పెద్ద కొడప్గల్ 17 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని పెద్ద కొడప్గల్ తండాలో గురువారం పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్యశాల ఆఫీస్ సబార్డినేట్ సురేష్ తెలిపారు. ఇన్చార్జి మండల పశు వైద్యాధికారి పండరి నాథ్ ఆదేశాల మేరకు తండాలో 195 గేదెలకు, 372 ఆవులకు గాలి కుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబార్డినేట్ సురేష్, పశువుల యజమానులు ఉన్నారు.

## మంథని పట్టణ అభివృద్దే లక్ష్యం చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అన్నారు. గురువారం మంథని మునిసిపల్ పరిధిలోని 6వ వార్డు బోయిన్ పేట్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్ల పనులను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ పెంద్రి రమ సురేష్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. గౌరవ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహాయ సహకారములతో అనేక అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టడం జరుగుతుంది.ఇందులో భాగంగా మంథని లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రములో వైస్ ఛైర్మెన్ శ్రీపతి బాణయ్య , కమిషనర్ మనోహర్ ,పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర- శంకర్, కాయితీ సమ్మయ్య, కొట్టె పద్మ-రమేష్, వి.కే రవి మరియు కాంగ్రెస్ నాయకులు పోలు శివ,నరెడ్ల కిరణ్, సీనియర్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

**రాయికల్ అక్టోబర్ 17(జనం సాక్షి):**రాయికల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా,వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ. సంబంధించిన విషయాలను ప్రస్తావించారు.వాల్మీకి జీవితం ప్రజలకు ఆదర్శం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 డివిజన్‌లో మహర్షి వాల్మీకి జయంతి




**యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 17 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 జిఎం కార్యాలయంలో మహర్షి వాల్మీకి గారి జయంతిని వేడుకలు నిర్వహించారు. గురువారం ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఒక సామాన్యుడు మహర్షిగా మారి రామాయణాన్ని రచించారని తెలిపారు. ఆయన రచించిన రామాయణంలో 24 వేల శ్లోకాలు, ఏడు స్కందాలు ఉన్నట్లు తెలిపారు. రామాయణంలో వివరించిన విధంగా మానవతా విలువలు, మానవ సంభందాలు ఇప్పటికి కూడా మనం పాటించే విధంగా రచించడం మహర్షి వాల్మీకి గొప్పతనం. ఆయన జయంతి రోజున వారిని మనం స్మరించుకోవడం మన యొక్క ధర్మమని, అలాగే ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్వయుజ మాస పౌర్ణమి నాడు వాల్మీకి జన్మించారని ఆయన జన్మదినాన్ని మహర్షి వాల్మీకి జయంతిగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ప్రతినిధి నితిన్ కుమార్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, అఫిషియేటింగ్ ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజిఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, ఎస్ఇ (పర్చేజ్) పండరీనాద్, ఐటి మేనేజర్ నారాయణ, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, జిఎం ఆఫీస్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**జమ్మికుంట, అక్టోబర్ 17 ( జనం సాక్షి) :** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, సీనియర్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒకానొక సమయంలో 12 సంవత్సరాల పాటు వర్షాలు కురియక తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని ఆ సమయంలో రత్నాకరుడు భార్యాబిడ్డలను పోషించుకోవడానికి అడవి మార్గంలో ప్రయాణించే వారిని అటకాయించి దారికాచి దోచుకునేవాడు. ఒకసారి నారద మహర్షి అదే మార్గంలో ప్రయాణిస్తు రత్నకారునికి తారస పడ్డాడు. అదే సమయంలో నారాధుడు రత్నాకారునితో నీవు చేసే పాపము నీ భార్య పిల్లలకు కూడా చుట్టుకుంటుంది నీ పాపం పోయే ఉపాయం చెబుతాను విను అంటూ రామ నామాన్ని జపిస్తూ తపస్సు చేసుకోమంటాడు. బోయవానికి 'రామ' నామం పలకడానికి నోరు తిరగక 'మరా' 'మరా' అనడం మొదలు పెడతూ వేగంగా 'మరా మరా' అని పలికితే అదే రామ నామ తారక మంత్రంగా మారింది. ఇలా ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి బోయవాడు ప్రాపంచిక స్పృహ లేకుండా అలాగే తపస్సులో మునిగిపోయాడు కొంత కాలానికి అతని చుట్టూ చీమలు పుట్టలు పెట్టేశాయి. పూర్తిగా పుట్టలో మునిగిపోయిన రత్నాకరుని వెతుక్కుంటూ అతని బంధువులు వచ్చేసరికి పుట్ట మధ్యలో కనిపించాడు. పుట్టను సంస్కృతంలో వల్మీకం అంటారని పుట్ట నుంచి బయటపడ్డ రత్నాకరుడు ఆనాటి నుంచి వాల్మీకి మహర్షిగా మారాడు. అక్షర జ్ఞానం లేని రత్నాకరుడు సంస్కృతంలో రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. పేదరికంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను తెలుసుకొని సన్మార్గంలో నడిచిన మొహోన్నతమైన వ్యక్తి వాల్మీకి అని వారు గుర్తు చేసారు. ఇప్పుడు ఉన్న సమాజంలో ధర్మం, న్యాయం, మంచి, చేడు వంటివి గ్రహించడం లేదని తప్పును గుర్తించి సన్మార్గంలో నడిస్తే వారి జీవితానికి సార్ధకం అవుతుందని దొంగ నుండి పవిత్ర గ్రంధం అయిన రామాయణాన్ని రచించించిన మహోన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్లు దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేతా రమేష్, మొలుగూరి దిలీప్ లతో పాటు మున్సిపల్ ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జిఎం ఎస్.ఎన్ శివకుమార్‌కి నివాళులర్పించిన ప్లాంటు సిబ్బంది



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 17 (జనంసాక్షి) :** ఇటీవల మరణించిన ఎస్.ఎన్ శివకుమార్ మాజీ జీ.ఏం (ఎక్సప్లోరేషన్)కి ఎస్.ఎం.ఎస్ ప్లాంట్‌లో నివాళులు అర్పించారు. గురువారం ఆయన చిత్రపటానికి ప్లాంటు ప్రాజెక్టు అధికారి నూక రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలో ఆయన ఇక్కడ చేసిన సేవలను ఎస్.ఏం.ఎస్ ప్లాంట్ పీ.ఓ నూక రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ శర్వానన్, అధికారులు, సిబ్బంది సంతోష్ రెడ్డి , మల్లేష్ కాంట్రాక్టర్ వీ.శ్రీనివాస్ రావు, పి .శ్రీనివాస్ రావు, ఐఎఫ్టియు యూనియన్ నాయకులు ఏ.వెంకన్న, బీ.అశోక్, కార్మికులు పాల్గొన్నారు

## ఎస్.ఐకి మాతృ వియోగం



**రామగిరి, జనం సాక్షి:**రామగిరి మండలం కల్వచెర్ల గ్రామనికి చెందిన భూపాల పల్లి జిల్లా ఎస్.ఐ జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృతమ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది.ఈమెకు భర్త, పెద్దకుమారుడు జంగిలి సురేష్ ,రెండో కుమారుడు జంగిలి శ్రీనివాస్ ఉన్నారు. అంత్యక్రియలు గ్రామంలో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు గంట వెంకట రమణా రెడ్డి, అరెల్లి కొమురయ్య గౌడ్,కొట్టే సందీప్, కొలిపాక సత్తయ్య, పీవీరావు, తన్నీరు ప్రదీప్,పాలేటి రవి, తాటి .రవీందర్, బంక్ మల్లేష్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## ఎస్.ఐకి మాతృ వియోగం



**రామగిరి, జనం సాక్షి:** రామగిరి మండలం కల్వచెర్ల గ్రామనికి చెందిన భూపాల పల్లి జిల్లా ఎస్.ఐ జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృతమ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది.ఈమెకు భర్త, పెద్దకుమారుడు జంగిలి సురేష్, రెండో కుమారుడు జంగిలి శ్రీనివాస్ ఉన్నారు. అంత్యక్రియలు గ్రామంలో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు గంట వెంకట రమణా రెడ్డి,అరెల్లి కొమురయ్య ,ల్లేష్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 17 (జనంసాక్షి) :** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత తాడూరి సంపత్ కుమార్‌ను స్థానిక చందనపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మండల విద్యాధికారి కొమురయ్య ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసినారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ. ఈ పాఠశాలలో సంపత్ కుమార్ 2018 నుండి 2021 వరకు విధులు నిర్వహించి 35 మందికి పైగా విద్యార్థులను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్ది పలు జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిగా ప్రదర్శనల్లో బంగారు పథకాలు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడుతూ, వీరు భవిష్యత్‌లో మరికొంత మంది విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారు చేయాలని సూచించారు. ఇటీవల పదోన్నతి పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్యని, భాషాపాధ్యాయులు కేశవులుని సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, పాఠశాల చైర్మన్ స్వప్న-మహేష్, ఉపాధ్యాయులు ప్రశాంతరాణి, నరేందర్, నిర్మలమేరి, రాజ్ కుమార్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రెస్క్యూ విన్యాసాలు



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 17 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌లో జరుగుతున్న రెస్క్యూ పోటీల్లో సింగరేణి వ్యాప్తంగా వున్న రెస్క్యూ సభ్యులు చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువారం గనుల్లో, ప్రాజెక్టులలో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులను ఏ విధంగా రక్షిస్తామోనని అంశాలపై ప్రథమ చికిత్స, రెస్క్యూ, ఫస్ట్ ఏయిడ్, రెస్క్యూ రికవరి, తదితర వాటిపై రెస్క్యూ సభ్యులు చేసిన విన్యాసాలు అంబురపరిచాయి.

## ఆదికవివాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**ప్రపంచానికి ఆదర్శప్రాయమైన రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహా ఆదికవి వాల్మీకి మహర్షి అని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వాల్మీకి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ మానవ జీవితానికి ఆదర్శప్రాయుడు అయిన శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణ రూపంలో ఎంతో గొప్పగా రాసి ప్రజలకు అందించిన మహానీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేలా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రామాయణం చూపిన మంచి మార్గంలో మానవ జీవనం సాధించాలని కోరుకుంటూ ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బెగ్, కౌన్సిలర్ సభ్యులు బొల్గం నాగరాజు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు



**సైదాపూర్ అక్టోబర్ 17( జనం సాక్షి)** మండలంలో దుద్దెనపల్లి గ్రామంలో గురువారం రోజున పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. కె. వేణుగోపాల్ రావు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ. పాడి రైతులు ఈ టీకాలు పశువులకు వేయించుకొని గాలి కుంటు వ్యాధి నుండి పశువులను కాపాడుకోవాలని సూచించారు. గ్రామంలోని డైరీ ఫార్మ్ ను సందర్శించి పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమం లో మండల పశు వైద్యుడు డాక్టర్ సిహెచ్.విజేందర్ రావు, పశు వైద్య సిబ్బంది మహేశ్, లాలు, సమ్మిరెడ్డి, శైలజ, గోపాల మిత్రలు తాళ్లపల్లి. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, శరత్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం

### ఎన్ పి డి సి ఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ ఇ బొంకూరి సుదర్శన్



**రామగిరి, జనం సాక్షి:**విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందని ఎన్ పి డి సి ఎల్ పెద్దపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ అన్నారు. గురువారం రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామంలో విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి రాగా తెలుసుకున్నారు. అలాగే పాత ఎల్టి లైన్ తరచుగా తెగిపోనుందని పలువురు ఎస్ ఈ దృష్టికి తీసుకువచ్చారు. దాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ ఉన్న పాత ఎల్ టి లైన్ స్థానంలో కొత్త వైర్ వేయడం జరుగుతుందని సుదర్శన్ తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి సమస్యలను తమ సిబ్బందిచే వెంట వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి పొలం బాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పోలపై వైర్లు లూప్ ఉన్నచో తమ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ధ్యేయమని ఎస్ ఈ ,అన్నారు. లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మరికొన్ని సబ్స్టేషన్లు వేయడం జరుగుతుందని అలాగే ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంచడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మి అర్హులైన వారందరికీ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన వెంట టెక్నికల్ డి ఈ బి. రవి రామగిరి మండల సబ్ ఇంజనీర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన మండల వైద్యాధికారి



**శంకరపట్నం అక్టోబర్ 17 జనం సాక్షి**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మండల వైద్యాధికారి డా.శ్రావణ్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వంటశాల గదిని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ మాధవికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల హోమియో వైద్యురాలు సంధ్యారాణి, హెల్త్ ఆఫీసర్ భాస్కర్ ఎమ్.ఎల్.హెచ్.పి శ్రావణి, సూపర్వైజర్లు అనిల్, సరోజినీ దేవి, హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్ రెడ్డి కస్తూర్బా పాఠశాల ఏఎన్ఎం ప్రసున్న, ఏఎన్ఎం శ్రీవాణి, ఆశా కార్యకర్తలు సుజాత, లలిత, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, కామారెడ్డి పట్టణంలో 18వ, వార్డ్ భవాని నగర్ ను కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి గురువారం పరిశీలించారు.కామారెడ్డి పట్టణంలోని 18,వ వార్డ్ లో భవాని నగర్ లో పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత. ఫ్లోర్ లీడర్.మిర్జా ఆఫీస్ బేగ్, పాత శివ కృష్ణమూర్తి.వనిత రామ్మోహన్. పంపరి లత శ్రీనివాస్. చాట్ల వంశీకృష్ణ.రాజు నాయక్. కాలనీవాసులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, కామారెడ్డి పట్టణంలో 2వ, వార్డ్ రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లను కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి గురువారం పరిశీలించారు.కామారెడ్డి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ అన్నారు.గురువారం పట్టణంలోని రామేశ్వర్ పల్లి కాలనీలో పరిశీలించి. డబల్ బెడ్ రూమ్ కాలనీలోని నెలకొన్న సమస్యలు, వీధిదీపాలు డ్రైనేజ్ క్లీనింగ్ నీటి సమస్య వీలైనంత తొందరలో పరిష్కరిస్తానని అన్నారు. పట్టణంలో వార్డుల వారిగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లీనింగ్ గురించి చైర్ పర్సన్ వివరించారు. వీలైనంత తొందరలో కలెక్టర్ తో మాట్లాడి, పట్టాలు కూడా ఇప్పిస్తామని తెలిపారు, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత.కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ఆర్.ఐ ఫుల్ సింగ్, మున్సిపల్ అధికారులు జవాన్లు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**చందుర్తి (జనం సాక్షి) :** గురువారం చందుర్తి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేయాలని సిబ్బంది, అధికారుల సదరు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఇందులో ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించాలి

### మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

### ఏఎంసి. చైర్ పర్సన్ వెలుముల స్వరూపా తిరుపతిరెడ్డి



**తంగళ్ళపల్లి అక్టోబర్ 17 (జనం సాక్షి).**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో తంగాలపల్లి మండలం ఓగులాపూర్, గండి లచ్చపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్ పర్సన్ వెలుముల స్వరూపా తిరుపతిరెడ్డి హాజరై ఆమె చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసిందని తెలిపారు.ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2 వేల3 వందల 20 రూపాయలు, కామన్ గ్రేడ్ ధాన్యానికి 23 వందల రూపాయల ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దానం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే ముందు వారి వెంట పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను చేయాలని, అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. సర్టిపై చేసిన ధాన్యమును సన్నారకం, దొడ్డు రకం వేరువేరుగా మాత్రమే కొనుగోలు చేయాలని, అలర్ట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని అన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం ?500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా జరిగే విధంగా చూడాలని, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్లు పరిషయ్యా, బండి దేవేందర్, సురేష్ ,లక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్లు అరపెల్లి బాలు, వెంకటేశం, శైలజ, రాములు, జగన్, నరసయ్య రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోనస్ ఇప్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లు

### ప్రైవేటు సెక్యూరిటీ గార్డు ల సమస్యలను పరిష్కరించాలి

### సెక్యూరిటీ గార్డు ల సమావేశంలో ఎం.ఎ.గౌస్



**గోదావరిఖని, జనం సాక్షి:**సింగరేణి లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా బోనస్ ను ఏఐటియుసి యూనియన్ ఇప్పించినందుకు సెక్యూరిటీ గార్డు లు హర్షం వ్యక్తం చేస్తున్నారని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి లో ఎన్నడు లేని విధంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని, వారికి వేతనాలు పెంచాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళగా యాజమాన్యం స్పందించి ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా బోనస్ ఇవ్వడానికి అంగీకరించిందని, ఇది ఏఐటియుసి యూనియన్ కృషి వల్ల సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా బోనస్ అక్టోబర్ 9 నుంచి యాజమాన్యం కాంట్రాక్టర్ ల ఖాతాలో జమ చేయడం జరిగిందని, కాంట్రాక్టర్ లు కార్మికులకు చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్జీ వన్ ఏరియా లో ఇంకా నర్సరీ లో పని చేసే వారికి, కొన్ని జోన్ లలో పని చేసే కార్మికుల కు లాభాల్లో వాటా బోనస్ జమ కాలేదని, వారికి కూడా ఆర్జీ వన్ అధికారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు ల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన అధికారులు



ముత్తారం(జనంసాక్షి)కృషి విజ్ఞాన కేంద్రము, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు ముత్తారం వ్యవసాయ శాఖ అధికారులు కలసిగురువారం రోజున ముత్తారం మండలంలోని మైదంబండ హరిపురం గ్రామాలలో పసుపు, బంతి, ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు.పసుపు పంట నాలుగు నెలల వ్యవధిలో ఉందని ఈ సమయంలో పసుపు కొమ్ము అభివృద్ధి చెందే దశలో ఉన్నట్లు గమనించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసుపు కొమ్ము మంచిగా అభివృద్ధి చెందడానికి రైతు సోదరులు ఎకరానికి 50 కిలోల యూరియా తోపాటు 25 కిలోల పొటాష్ చేసుకోవాలని పసుపులో అక్కడక్కడ మచ్చ తెగులు వస్తుందని దానిని నివారించడానికి రైతులు ప్రొఫికోనజోల్ అనే మందును ఒక మిల్లీలీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రానున్న కాలంలో దుంప ఈగ సోకే అవకాశం ఉన్నందున రైతులు ఎరువుతో పాటు ఎకరానికి 5 కిలోల వేప పిండి 10 కిలోల కార్బోఫిరాన్ 3జి గోలీలను వేసుకోవాల్సిందిగా సూచించారు. తదనంతరం కృషి విజ్ఞాన కేంద్రం వారు %××ూ=% టర్మరిక్ స్పెషల్ అనే సూక్ష్మ ధాతు మిశ్రమమును రైతులకు అందజేయడం జరిగింది ఒక కేజీ మిశ్రమాన్ని ఒక ఎకరానికి వాడుకోవడం వల్ల పసుపు యొక్క దిగుబడి 20% పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు.రైతులు కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ముత్తారం వ్యవసాయ శాఖ ఇస్తున్న సూచనలు అందిపుచ్చుకొని ఈ సంవత్సరము బంతి పంటను సకాలంలో నాటుకోవటం వల్ల బతుకమ్మ పండుగకి పూలు వచ్చి రైతులు మంచి ఆదాయమును పొందగలిగినారు ఇదే బంతి పంట దీపావళి సంక్రాంతి వరకు కూడా రైతులకు ఆదాయం వచ్చే సూచనలను రైతులకు వివరించారు.అంతేకాకుండా ప్రస్తుతానికి బంతిలో అక్కడక్కడ పేను పురుగును గమనించడం జరిగింది దీని నివారణకు పాస్ 1.5 మిల్లీలీటర్లు లేదా డైమిథోఏట్ గాని రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి గాని కలిపి పిచికారి చేసుకోవడం వల్ల నివారించుకోవచ్చు అని ఆయిల్ పామ్ పంటను సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు సకాలంలో నీటిని ఎరువులను అందించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్. వై. పిల్లి ముత్తారం మండల వ్యవసాయ అంజనీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, హరిపురం గ్రామ మాజీ సర్పంచ్ సంపత్ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి-1లో శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు




**గోదావరిఖని, జనం సాక్షి**ఆర్జీ-1 ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జియం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి.1 ఏరియా ఇంచార్జ్ యస్.ఒ.టు.జియం ఆంజనేయ ప్రసాద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎజియం ఐఇడి ఆంజనేయులు, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి ,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఏఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, జియం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షికి నివాళులు అర్పించిన మంథని మున్సిపల్ చైర్పర్సన్



**మంథని,(జనంసాక్షి) :** శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో శ్రీ మహర్షి వాల్మీకి చిత్ర పటానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రములో వైస్ ఛైర్మెన్ శ్రీపతి బాణయ్య, మున్సిపల్ కమీషనర్ మనోహర్ పాలక వర్గ సభ్యులు, గుండా విజయ లక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, , వి.కే రవి, వేముల లక్ష్మి సమ్మయ్య పాల్గొన్నారు

## అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**పిట్లం,అక్టోబర్17,(జనం సాక్షి)** మండల పరిధిలోని రాంపూర్ కలాన్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బుధవారం మరణించాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే గురువారం రాంపూర్ కలాన్ గ్రామంలో నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొని,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి గ్రామ స్థాయిలో ఆయన చేసిన సేవలు మర్చిపోలేం అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**చొప్పదండి ,అక్టోబర్ 17 (జనం సాక్షి):** మండలంలోని చిట్యాల పల్లి గ్రామంలో అమరవాది జానమ్మ- కిషన్ రావు, ఆనందమ్మ-శ్రీనివాసరావు ల జ్ఞాపకార్థం వారి కుమారులు రాజేశ్వరరావు, మురళీధర్ రావు, ఆనందరావు, రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు రమాపతిరావు సోదరులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం లో 120 మందికి పరీక్షలు నిర్వహించారు.వీరిలో 38 మందికి ఆపరేషన్ అవసరం ఉండగా వారికి రేకుర్తి ఆసుపత్రి లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**గాంధారి అక్టోబర్ 17 (జనం సాక్షి)** చేపల చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గాంధారి మండల కేంద్రానికి చెందిన వడ్డే శ్రీను తండ్రి పోచయ్య వయసు 70 సంవత్సరాలు బుధవారం నాలుగు గంటల సమయంలో గాంధారి గ్రామానికి చెందిన కాటిపాకల లక్ష్మణ్ తో కలిసి నేరేల్ గ్రామ శివారులో గల చెరువు కుంటలో చేపలు, యేండ్రికాయలు పట్టడానికి వెళ్లి, అక్కడ వడ్డే శీను వల తీసుకొని చెరువులోకి దిగి వల చుట్టుకొని నీట మునిగి చనిపోయినాడు. మృతుని భార్య వడ్డే సాలవ్వ ఫిర్యాదు కేసు నమోదు చేయడమైనది ఎస్ఐ తెలిపారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**గోదావరిఖని, జనం సాక్షి:**స్థానిక సప్తగిరి కాలనీకి చెందిన సొన్నాయిల రమేష్ గోదావరిఖని బస్టాండ్ దగ్గరలో ఒక టెలా పెట్టుకొని కులవృత్తి సెలూన్ షాప్ నడిపించుకుంటాడని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.రమేష్ గత కొంత కాలం నుండి మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించి ఈ నెల 16న ఉదయం 6 గంటలకు ఇంట్లో నుండి బయటకి వెళ్లాడు. అప్పటి నుండి రమేష్ కోసం అతని కొడుకు భరత్ వెతుకుతుండగా గురువారం ఉదయం 8 గంటలకు సప్తగిరి కాలనీలోని ఓపెన్ జిమ్ దగ్గర ఒక చెట్టుకు సన్నని వైరుతో ఉరివేసుకోగా,వైరు తెగి కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దర్యాప్తు ప్రారంభించామని సీఐ తెలిపారు.

## కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం..సొసైటి చైర్మన్

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పిట్లం,అక్టోబర్17,(జనం సాక్షి)** వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో ఛైర్మెన్ ఒంటరి శపథం రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర 2320 రూపాయలు,కామన్ గ్రేడ్ ధాన్యం రకానికి 2300రూ.మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుంది అని తెలిపారు.అలారైతులు కొనుగోలు కేంద్రాలనుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు,నాయకులు మారెడ్డి కృష్ణ రెడ్డి,జొన్న రాములు,నజీర్, శేఖర్,అశోక్,ఇమ్రోజ్,ఏఈవో,సొసైటీ సేక్రటరీలు,రైతులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెద్ద కొడప్గల్ 17 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాన్ని చిన్న కొడప్గల్ సింగిల్ విండో ఛైర్మన్ నాగిరెడ్డి ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2320 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2300 రూపాయలు పొందాలన్నారు. తదనంతరం శనగ విత్తనాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న కొడప్గల్ సింగిల్ విండో ఛైర్మన్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ గంగాగౌడ్, మాజీ వైస్ చైర్మన్ సాయ గౌడ్, ఏఈఓ రూప, సొసైటి కార్యదర్శి హన్మగౌడ్, డైరెక్టర్ పెంటన్న, నాయకులు వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, మల్లప్ప పటేల్, మొగుల గౌడ్, చాంద్ పాషా, రసూల్ పటేల్, సాయిలు, రైతులు, హమాలీలు, గ్రామస్తులు ఉన్నారు.

## మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా అమలు చేసినప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ అంశాన్ని పక్కనపెట్టి ఆయన గత అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు ద్వారా వరిక నామాలు వర్గీకరణ చేస్తానని అమలు చేస్తారని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది. మందకృష్ణ మాదిగ డిసెంబర్ 21 వరకు అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే లేనియెడల మాదిగలంత కాంగ్రెస్ ను వీడే సంఘటన ఎదురైతే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్రాములు కామారెడ్డి మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తక్షణమే మాల ప్రజా ప్రతినిధి గుడిసె వివేక్ వారు ఎమ్మెల్యే మాలలకు సపోర్టుగా ఎలా తిరుగుతుందో ఆయనను చూసి మాదిగలు ప్రజాప్రతినిదులు సిగ్గు తెచ్చుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మీరు కూడా మాదిగల వైపు ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వాల్మీ జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు



**గంభీరావుపేట అక్టోబర్ 17 జనం సాక్షి** ఈరోజు మండల కేంద్రంలోని వాల్మీకి జయంతి సంబరాలు ఘనంగా జరుప్ుకున్నారు వాల్మీకి యువకులు అందరూ వచ్చి వాల్మీకి విగ్రహానికి పూలమాలను అర్పించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది దీనికి అధ్యక్షునిగా మండ్ల బాలయ్య ఉపాధ్యక్షుడు మండ్ల మనోజ్ కుమార్ క్యాషియర్ పెరిక పెంటయ్య తదితరులు రవి భాను స్వామి అందరూ పాల్గొని వాల్మీకి జయంతిని సంబరాలు ఘనంగా నిర్వహించారు

## కుక్కల వీరంగం పట్టించుకోని అధికారులు

**గంభీరావుపేట అక్టోబర్ 17 జనం సాక్షి.** గంభీరావుపేట మండల కేంద్రంలోని. 8 సంవత్సరాల బాలుడు అశ్విన్ కుక్క కాటుకు గురై ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే అట్టి ఆరోగ్య కేంద్రంలోన ,,నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య కేంద్రంలోని చికిత్స అందించే ఇంజక్షన్ లేక బయట నుండి సొంత డబ్బులతో కొనుకొచ్చుకొని వైద్యం చేయించుకోవడం జరిగింది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి పేద ప్రజలు వైద్యం చేసుకునే హాస్పిటల్లో గుర్తిస్తాయి మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నది దీనిపై అధికారులు స్పందించి కుక్కల బెడద నడి కాపాడాలని ప్రజలుకా కోరుకుంటున్నారు ప్రజలు బయటకు రావాలంటే భయపడుతూ వస్తున్నారు కుక్క కాటుకు సరిపోయే మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గంభీరావుపేట ప్రజలు కోరుకుంటున్నారు చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలంటే భయపడుతూ వెళ్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి కుక్కలపై తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు